క్లుప్తంగా

నహీద్‌కు కుంగ్‌ఫూలో గోల్డ్‌మెడల్



నహీద్‌కు గోల్డ్ మెడల్ అందజేసిన నటుడు ఇంద్రసేన

కొందుర్గు: సికింద్రాబాద్ ప్యారడైజ్ క్లాసిక్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన ఇన్విటేషన్ నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్స్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొందుర్గు న్యూమాంక్స్ కుంగ్‌ఫూ విద్యార్థిని ఎండీ నహీద్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నట్లు కరాటే మాస్టర్ రమేశ్ పేర్కొన్నారు. అండర్ 14 బాలికల విభాగంలో స్పైరింగ్‌లో ప్రతిభచూపి గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నటుడు ఇంద్రసేన చేతుల మీదుగా విద్యార్థిని మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నట్లు ఆయన వివరించారు.

విద్యార్థినులకు బంగారు పతకాలు..



పతకాలు అందుకున్న విద్యార్థినులు

షాద్‌నగర్: హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో నిర్వహించిన సౌత్ ఇండియా నేషనల్ కరాటే చాంపియన్ పోటీల్లో షాద్‌నగర్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వైశాలి అండర్ 14 బాలిక స్పైరింగ్ విభాగంలో, మాంటిస్సోరి పాఠశాలకు చెందిన విద్యార్థిని మానివి భట్టూ అండర్ 11 బాలికల కటాస్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించినట్లు కరాటే మాస్టర్ ఎత్తిన చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఘనంగా జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు

కేశంపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ సంఘాల సభ్యులు జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్‌చేసి సంబురాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వీర్లపలి శంకర్, సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్యాంసుందర్ రెడ్డి, శివశంకర్‌గౌడ్ ఎంపీటీసీ అల్వాల సురేష్‌రెడ్డి వివిధ గ్రామాల్లో అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహేశ్



ఆర్థిక సాయం చేస్తున్న మహేశ్

షాబాద్: మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లీ మహేశ్ పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామానికి చెందిన తుర్పటి జంగయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహేశ్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలోఉన్న నిరుపేద కుటుంబాలకు ఆదుకుంటామని తెలిపారు.

పాదయాత్రగా శివస్వాములు

బొంరాస్‌పేట: మహాశివరాత్రి రోజు స్వామివారి దర్శనం కోసం మండల పరిధిలోని వడిచర్లకు చెందిన శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా బయలు దేరారు. ఆదివారం ఉమామహేశ్వరం చేరుకొని పూజలు నిర్వహించారు. గురుస్వామి బావప్ప, శివస్వాములు హరి, శ్రీను, వెంకటేశ్, పి.అంజి, అంజి, అరవింద్, శ్రీశైలం, విష్ణు, శ్రీను ఉన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

కందుకూరు: దాసర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం రాత్రి శ్రీ జైగణేశ్ యూత్ ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, డ్యాన్సులు, నాటికల ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులుగా సీఐ మక్బూల్‌జానీ, ఎంఈఓ మనోహర్ హాజరై విద్యార్థులకు ఉపయోగపడే విషయాలను వారితో పంచుకున్నారు. ఎంపీటీసీ సభ్యురాలు టి.ఇందిరాదేవేందర్, మాజీ సర్పంచ్ బాలమణిఅశోక్, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

పోలియో రహిత సమాజ నిర్మాణమే అందరి లక్ష్యం కావాలని జిల్లా మాస్ మీడియా అధికారి నరహరి అన్నారు. ఆదివారం షాద్‌నగర్ బస్టాప్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ విధిగా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాల్లో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేశారు.



షాద్‌నగర్: చుక్కల మందు వేస్తున్న జిల్లా మాస్ మీడియా అధికారి నరహరి



కొందుర్గు: పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ అభ్రిత జోసెఫ్



షాబాద్: హైతాబాద్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్



కేశంపేట: చుక్కలు వేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



కొత్తూరు: పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య



షాద్‌నగర్: కుమారుడికి చుక్కలు వేయిస్తున్న జడ్జి ధీరజ్‌కుమార్



నందిగామ: చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ ప్రియాంక

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



కొందుర్గు: ఉపాధ్యాయులతో విద్యార్థులు



చేవెళ్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

షాబాద్: తాళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–2003 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ రాజ్యలక్ష్మి గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మొత్తం 80 మంది విద్యార్థులకు గాను 60మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాంరెడ్డి, రాఘవేందర్, సుధాకర్, బద్రన్న, ఆయూబ్‌లను ఘనంగా సన్మానించారు. వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడిన విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. చిన్నతనంలో ఆడిపాడి ఒకచోట చదివి విడిపోయిన స్నేహబంధం మళ్లీ 21ఏళ్ల తర్వాత కలుసున్నారు. తమ చిలిపి చేష్టలు, అల్లరి పనులను, ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు శ్రీనివాస్, మహేశ్, శ్రీను, కృష్ణ, నరేశ్, రాధిక, కల్పన, అరుణ పాల్గొన్నారు.

కొందుర్గు: కొందుర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004–05లో పదోతరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు వెంకటయ్య, జయమ్మ, పాండయ్య, నర్సింహరావు తదితరులను పూలమాలలు, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకటయ్య, అమరవీరులు చంద్రశేఖర్ మృతి పట్ల మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. పాఠశాలకు డైనింగ్ హాల్, మైక్‌సెట్టు, గ్రీన్ బోర్డ్ కోసం ఆర్థిక సహాయం అందించారు. అనంతరం విద్యార్థులు తమ పాతజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

ఇంటర్ కళాశాలలో..

చేవెళ్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1997–99 బ్యాచ్‌కు చెందిన ఒకేషనల్ గ్రూప్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు లెక్చరర్ శేషాద్రి దంపతులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. 25ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు నేడు జీవితాల్లో స్థిరపడి ఉన్నతస్థానాల్లో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నారాయణి, జె శ్రీదేవి, డి మంజుల, మనీల, అలివేలు, సరస్వతి, సంతోష, విజయ, సద్గుణ, బి గోపాల్, ఎస్ రంగారెడ్డి, జె మల్లేశ్, బి చంద్రశేఖర్ రెడ్డి, బక్తప్ప, శ్రీనివాస్, ప్రసన్నకుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి జాగరణ విశిష్టమైనది

హిందూ జ్ఞాన వేదిక మహబూబ్‌నగర్ కమిటీ కార్యవర్గ సభ్యుడు నాగ్యానాయక్

కొందుర్గు: శివరాత్రి జాగరణ ఎంతో విశిష్టమైనదని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మహబూబ్‌నగర్ కమిటీ కార్యవర్గ సభ్యుడు నాగ్యానాయక్ సూచించారు. ఆదివారం కొందుర్గు మండలంలోని తంగెళ్లపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం భగవద్గీత పట్ల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి జాగరణ అంటే జ్ఞానం పొంది ఇతరులకు దైవ జ్ఞానం పెంపొందింపజేయడమన్నారు. కర్మ నాశనం జరిగితే కలిగే మోక్షానికి శివరాత్రి ప్రతీతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు శ్రీనివాసులు, సావిత్రమ్మ, బుచ్చిలింగం, కిషోర్, వెంకటేశ్, కృష్ణయ్య, అమ్ములు, నక్షత్ర పాల్గొన్నారు.



తంగెళ్లపల్లిలో భగవద్గీత ప్రచారం చేస్తున్న సేవా సమితి సభ్యులు

శిశుమందిర్‌లో కబడ్డీ పోటీలు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేటలోని శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, చేవెళ్ల, పరిగి తదితర జిల్లాలలోని శిశుమందిర్ పాఠశాలల విద్యార్థుల మధ్య భాగ్యనగర్ వైభవ్ పేరుతో కబడ్డీ, చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు, పెద్దబావి పార్వతమ్మ జ్ఞాపకార్థం బహుమతులు అందజేశారు. పోటీల్లో 329 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విభాగ్ పౌర సంబంధాల ప్రముఖ్ పుష్పల వెంకటేశ్వర్‌రావు, పాఠశాల కార్యదర్శి దొడ్డి మల్లికార్జున్, విభాగ్ ఖేల్‌కూద్ ప్రముఖ్ ప్రేమ్‌కుమార్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కాసోజు భూషణ్, పెద్దబావి సమరసింహారెడ్డి, కార్పొరేటర్ పి.సుదర్శన్‌రెడ్డి, సామ సంజీవరెడ్డి, హైదరాబాద్ జిల్లా సహా కార్యదర్శి ఎ.కృష్ణారెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యులు డి.శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

పర్యావరణ బాలచైతన్య కేంద్ర నిర్వాహకుడు రజనీకాంత్



విద్యార్థుల యోగా ప్రదర్శన

కడ్తాల్: యోగాసనాలతో ఆరోగ్యమయ జీవనం సాధించవచ్చని పర్యావరణ బాల చైతన్య కేంద్రాల నిర్వాహకులు రజనీకాంత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చరికొండలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో బాల చైతన్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారుల యోగాసనాల ప్రదర్శన, వృద్ధులకు, రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలచైతన్య కేంద్రం గ్రామ ఇన్‌చార్జి మమత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రజనీకాంత్ మాట్లాడుతూ.. వృద్ధులు, రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషిచేయాలని కోరారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. వృద్ధుల పట్ల పిల్లలు ప్రేమ, గౌరవం కలిగి ఉండాలని అందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం వృద్ధులను, రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అద్దాల రాములుగౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, ఉమా, నాగరాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం కృషి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట: బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్: కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నందిగామ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ సర్పంచులు, పీఏసీఎస్ డైరక్టర్లు, ఎంపీటీసీలు సుమారు వెయ్యి మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అధికారం శాశ్వితం కాదని, అధికారం చేతికి వస్తే కార్యకర్తలకు ప్రజలకు అండగా నిలబడితేనే రాజకీయాల్లో అందరికి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మామి డి శ్యాంసుందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జంగ నర్సింహ్మా, శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

కొత్తూరు: పెంజర్ల గ్రామంలో మల్లన్నస్వామి కల్యాణంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

కేశంపేట: దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అంతరాష్ట్ర ఎద్దుల పందెం బండలాగుడు పోటీలను గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సీడబ్ల్యూసీ చల్లా వంశీచంద్‌రెడ్డిలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, ఎంపీటీసీ సురేష్‌రెడ్డి, శతాబ్ది టౌన్‌షిప్ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..

నందిగామ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చేగూరులో సీపీఎల్ క్రికెట్ టోర్నమెంటును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

మాజీ సర్పంచ్ పోనమోని కేతన రమేష్‌యాదవ్

షాబాద్: ప్రతిఒక్కరూ భక్తిమార్గాన్ని ఎంచుకోవాలని కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ పోనమోని కేతన రమేష్‌యాదవ్ పేర్కొన్నారు. కుమ్మరిగూడ గ్రామంలో ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో మల్లన్న, గొల్ల కేతమ్మ కల్యాణం వైభవంగా చేశారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో మల్లన్న, ఎల్లమ్మ బోనాల ఊరేగింపు నిర్వహించారు.



మల్లన్న కల్యాణంలో పాల్గొన్న భక్తులు